సావిత్రిబాయి ఫూలేకు ఘన నివాళి

భువనగిరి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో, కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : మహిళా అధ్యాపకులను సన్మానించిన ఉపాధ్యాయులు


చౌటుప్పల్‌లో నివాళులర్పిస్తున్న నూకల నర్సింహారెడ్డి, బీజేపీ నాయకులు


భువనగిరిటౌన్ : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రవికుమార్


భువనగిరి : చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఐద్వా సభ్యులు


మోటకొండూర్ : చామాపూర్‌లో..


ఆలేరురూరల్ : సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు


వలిగొండ : ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈఓ సత్యనారాయణ


భూదాన్‌పోచంపల్లి : జూలూరు ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్


బీబీనగర్ : సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు


బొమ్మలరామారం : మర్యాల జెడ్పీ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న హెచ్‌ఎం నిర్మలజ్యోతి


గుండాల : అంబాల ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం


చౌటుప్పల్ రూరల్ : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


మోత్కూరు : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ సి.శ్రీకాంత్


అడ్డగూడూరు : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు


రామన్నపేట : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


భువనగిరి : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ర్యాకల శ్రీనివాస్


భూదాన్‌పోచంపల్లి : మోడల్‌స్కూల్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు


ఆత్మకూరు(ఎం)లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట : జెడ్పీ బాలికల పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు


మోత్కూరులో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


విఠల్‌ను సన్మానిస్తున్న సభ్యులు

భువనగిరి : పట్టణంలో రాంనగర్ వాకింగ్‌క్లబ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లబ్ పట్టణ నూతన అధ్యక్షుడిగా రేణిగుంట్ల విఠల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడారు. వాకింగ్ క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తాడెం రాజశేఖర్, గునుగుంట్ల శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు సాబన్‌కార్ వెంకటేశం, మండడి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, హరికిషన్, కిష్టయ్య, శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో ఉద్యోగ అవకాశాలు

భువనగిరి : పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ×సంకల్పం–సామాజిక స్పృహ–సముచిత సేవ׀అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం ప్రతినిధులు మాట్లాడారు. ఉన్నత విద్యతో యూఎస్ఏలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచే ఆసక్తి పెంచుకుని విద్యలో రాణిస్తే జీవితంలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఏఎల్ఎన్ రెడ్డి, వాణిరెడ్డి, రాజశేఖర్, సంధ్య, రమేష్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి


నియామకపత్రం అందజేస్తున్న శంకర్

యాదగిరిగుట్ట రూరల్ : హైదరాబాద్‌లో ఫిబ్రవరి నెలలో నిర్వహించే వేయి డప్పులు–లక్ష గొంతుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సాధువెల్లి గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రేమ్, నాగరాజు, సిద్దు, కనకయ్య, నవీన్, కిషన్, కిరణ్, శ్రీకాంత్, తదితరులున్నారు.

నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని వినతి


అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో అన్యాక్రాంతం అవుతున్న నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కందుల హన్మంత్, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ కోరారు. శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ మండల పరిషత్, రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాదె నరేందర్, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బోళ్ల వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, వెంకట్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ఆలేరురూరల్: రైలు నుంచి జారిపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఆలేరులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణానికి చెందిన అశోక్ (43) హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తుంటాడు. ఈమేరకు ట్రైన్‌లో హైదరాబాద్‌కు వెళ్లి వస్తుంటాడు. రోజుమాదిరిగా శుక్రవారం ఉదయం ట్రైన్‌కు వెళ్లి తిరిగి సాయంత్రం పని ముగించుకుని ట్రైన్‌లో వస్తున్నాడు. ఈక్రమంలో ఆలేరు రైల్వేస్టేషన్ సమీపానికి రాగానే ప్లాట్ ఫామ్ మీద దిగుతున్న క్రమంలో కాలు జారి పట్టాలపై పడిపోయాడు. అతనిపైనుంచి రైలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతడి మృతదేహాన్ని రైల్వేపోలీసులు ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ రంగ వీరస్వామి, కాంగ్రెస్ నాయకుడు రంగ నరేష్‌గౌడ్ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షలు, కురుమ సంఘం నుంచి రూ.5లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బత్తిని పాండు, షరీఫ్, గణేష్, పాండు, బీరప్ప ఉన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులను, మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.30లక్షలతో నిర్మించిన అగ్రిమార్ట్ భవన సముదాయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అవసరమైన ఎరువులు సమకూర్చడం కోసం సహకార సంఘాలను పరిపుష్టం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేషం, డైరెక్టర్లు బీసు కృష్ణంరాజు, కూళ్ల సిద్దులు, మల్లేషం, జనగాం ఉపేందర్‌రెడ్డి, పుట్ట మల్లేషం, ఎజాజ్, వెంకటేశ్వర్‌రాజు, తుంగ కుమార్, ముదిగొండ శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.


అగ్రిమార్ట్ సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆత్మకూరు (ఎం)లోని వీరులచెరువులో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో మండల కేంద్రంలోని వీరుల చెరువు నిండడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ మాట్లాడారు. కేసీఆర్ ముందు చూపుకు నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కొరె భిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, రాజు, వెంకన్న, స్వామి, అరుణ, బీసు ధనలక్ష్మి, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పదేళ్లల్లో రాని నీళ్లు ఇప్పుడేలా వస్తున్నాయి

మండలానికి గత పదేళ్ల నుంచి రాని నీళ్లు ఇప్పుడెలా వస్తున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి నీరు వృథాగా పోతుంటే ప్రజలకు తెలియదని బీఆర్ఎస్ నాయకులు మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తపాసుపల్లి ప్రాజెక్టు నీళ్లను రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూరు, ఆత్మకూరు(ఎం) మండలాలకు వచ్చే విధంగా కృషి చేసినట్లు ఆయన వెల్లడించారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె


భువనగిరి : నిరసన తెలుపుతున్న కార్మికులు

భువనగిరి : పెంచిన కూలీ రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయిలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు పట్టణంలోని గోడౌన్ వద్ద చేస్తున్న సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్ల పై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో శోభన్‌బాబు, హమాలీ కార్మికులు శ్రీనివాస్, బస్వయ్య, జగన్, స్వామి, సత్యనారాయణ, గణేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పెంచిన ధరల అమలు జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరింది. సమ్మెలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాం వద్ద కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పిల్లి శంకర్, రాములు, రెహ్మాన్, యాదయ్య, సైదులు, శంకరయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


చౌటుప్పల్ : పీఆర్‌టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణంలోని ఎంఆర్‌సీ భవనంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం ఎంఈఓ గురువారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి మాధవరెడ్డి, ప్రతినిధులు శ్రీనివాస్, పురుషోత్తంరెడ్డి, భాస్కర్, యాదయ్య, నర్సయ్య, భాస్కర్‌రెడ్డి, విజయమ్మ, నరేష్‌రెడ్డి, లింగయ్య, లక్ష్మణ్, తేజ, ఉస్మాన్, విశ్వనాథం, సరిత పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ టీఎస్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.అగ్గిరాములు, హెచ్ఎం చంద్రకళ, నర్సిరెడ్డి, మండల అధ్యక్షుడు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, కూరెళ్ల రవి, మందుల కృష్ణయ్య, కె.శ్రీను, విద్యావతి, నిజామ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

● ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల నిర్వహణతో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ వెలికితీయగలుగుతామన్నారు. క్రీడారంగంలో రాణించే క్రీడాకారులకు ఉన్నత చదువుల్లో, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ల సౌకర్యంతో అదనపు అవకాశాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెలిమిల శ్రీకాంత్, తహసీల్దార్ డి.రాంప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎస్ఐ డి.నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, ఏపీఐడీసీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, మాజీ సర్పంచ్‌లు చింతల విజయభాస్కర్ రెడ్డి, అంజయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

త్వరలో బునాదిగాని కాల్వ పనులు ప్రారంభం

మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరు అందించే అసంపూర్తిగా ఉన్న బునాదిగాని, ధర్మారం కాల్వ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామ సమీపంలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని, ధర్మారం కాల్వలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కాల్వ మరమ్మతులకు రూ.266.65కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి కె.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అతి త్వరలో ఈ కాల్వ నిర్మాణం పనులను పూర్తి చేయించి మోత్కూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సంక్షిప్త సమాచారం

బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో బీజేపీ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల అధ్యక్షుడి ఎన్నికకు అభిప్రాయ సేకరణ చేపట్టారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర పరిశీలకుడు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, ఎన్నికల అధికారిగా గుజ్జుల సురేందర్ రెడ్డి వ్యవహరించారు. సమావేశంలో నాయకులు బచ్చనబోయిన దేవేందర్, భాస్కర్ నర్సింహ, వంగరి రఘు, జగత్‌కుమార్ తదితరులున్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

భువనగిరిటౌన్ : పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. తమ సమస్యను పరిష్కరించాలని లేకుంటే సమ్మెను విరమించేదిలేదని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ పాండరి, తిరుపతి తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పంతంగి గ్రామ స్టేజి వద్ద అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిపై చౌటుప్పల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. పంతంగి స్టేజి వద్ద జాతీయ రహదారిపై ఉన్న చాయ్ దుకాణంలో ఆనగంటి ముత్యాలు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి 20క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

11కేవీ విద్యుత్ వైర్ల తొలగింపు

చౌటుప్పల్ : పట్టణంలోని హాండ్లూమ్ మార్కెట్ నుంచి గాంధీపార్క్ వరకు గల ఇళ్ల పైనుంచి ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లను ఇటీవల విద్యుత్ అధికారులు తొలగించారు. దీంతో సంబంధిత నివాసగృహాల యజమానులు, స్థానికులు శుక్రవారం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ మాట్లాడారు. దశాబ్దాల నాటి సమస్యను ఎట్టకేలకు పరిష్కరించామని అన్నారు. సన్మానించిన వారిలో కొండ నర్సింహ, తిరందాసు యాదగిరి, తిరందాసు శ్రీనివాస్, చిట్టిప్రోలు రాములు, తిరందాసు వెంకటేశం, వెంకట్‌రెడ్డి, నాగరాజు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

భువనగిరి : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శుక్రవారం పోలీసులు బాధితులకు అప్పగించారు. భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత సెప్టెంబర్ 28న మోటకొండూర్ గ్రామానికి చెందిన ఎండీ లతీఫ్ తన బైక్‌పై స్వగ్రామం నుంచి భువనగిరికి వస్తుండగా రాయగిరి వద్ద ఫోన్ మాట్లాడి అనంతరం జేబులో పెట్టుకున్నాడు. ఈ క్రమంలో ఫోన్ పోయిందని బాధితుడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే పట్టణంలోని ఆర్బీనగర్‌కు చెందిన శ్రీనివాస్‌చారి తన ఇంటి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా అనంతారం ఎక్స్‌రోడ్డు సమీపంలో ఫోన్ పోయింది. బాధితుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఫోన్ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ ద్వారా ఆచూకీని తెలుసుకుని అందజేశారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

ఆలేరురూరల్ : పట్టణంలోని జేఎంజే ఉన్నత పాఠశాలలో రాచకొండ ఎల్బీనగర్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సోమనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. 18ఏళ్లు దాటిన విద్యార్థులు మాత్రమే లైసెన్స్ కలిగి ఉండి డ్రైవింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జయభార్గవి, వెంకటేశ్వర్లు, రవి, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

కారును ఢీ కొట్టిన లారీ

భువనగిరి: కారును లారీ ఢీ కొట్టడంతో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. కలెక్టరేట్‌కు వెళ్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి.

ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


యాదగిరిగుట్ట : అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

మోటకొండూర్ : బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కౌన్సిలర్ మల్లయ్య, కెనరా బ్యాంకు మేనేజర్ శాంతరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలను తెలపరాదని సూచించారు. నేరాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, ప్రవీణ్, కవిత, గ్రామస్తులు ఉన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని దుకాణదారులకు సైబర్ నేరాలపై ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. రోడ్లపైకి దుకాణదారులు తమ సామగ్రిని పెట్టుకోవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ తదితరులున్నారు.

విద్యార్థులకు సన్మానం

వలిగొండ : మండలంలోని గోకారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని శుక్రవారం స్థానిక బీజేపీ నాయకుడు ఏలే చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన రాచమళ్ల లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం అతడి కుటుంబానికి పైళ్ల శాలిని వెంకట్‌రెడ్డి వారి తల్లిదండ్రులు పైళ్ల సత్యనారాయణరెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మంచోజు పరిపూర్ణాచారి, రాములు, మల్లేశం, జంగయ్య, జహంగీర్ పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన మద్దూరి లక్ష్మి గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి కుమారులు లేకపోవడంతో ఆమె కుమార్తె మద్దూరి భాగ్యమ్మ తలకొరివి పెట్టారు. లక్ష్మి మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జంగమ్మ సంతాపం తెలిపారు.


తల్లికి తలకొరివి పెడుతున్న కుమార్తె